క్లుప్తంగా

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం


విరాళం అందిస్తున్న దాత

రాపూరు: పెంచలకోనలోని శ్రీపెనుశిల లక్ష్మీనర సింహస్వామి నిత్యాన్నదాన పథకానికి శనివారం గుంటూరుకు చెందిన ఎల్లంరాజు రాజశేఖర్ రాజు ధర్మపత్ని వందన రూ.లక్ష విరాళంగా అందించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఉపాధి పనులపై సామాజిక ప్రజావేదిక


నిర్వహిస్తున్న ప్రజావేదిక

రాపూరు: మండలంలోని 21 పంచాయతీల్లో 2022–2023 సంవత్సరానికిగాను ఉపాధి పనులపై శనివారం సామాజిక తనిఖీ ప్రజావేదికను స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఎంపీడీఓ అప్పాజి, ఉపాధి అడిషనల్ పీడీ సుజాతమ్మ, జిల్లా విజిలెన్స్ అధికారి సురేష్, ఏపీడీ శ్రీహరి, ఎంపీపీ ప్రసన్న పాల్గొన్నారు.

వీఎస్ఎఫ్ భూములపై విచారణ

చిల్లకూరు: తిక్కవరం గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న వీఎస్ఎఫ్ భూములపై రెవెన్యూ అధికారులు శనివారం విచారణ చేపట్టారు. విజయ సీ ఫుడ్స్ సంస్థకు చెందిన 175 ఎకరాల భూముల్లో దివంగత నేత వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో విద్యుత్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రజాభిప్రాయ సేకరణ కూడా పూర్తి చేశారు. అయితే అనివార్య కారణాలతో ఆ పనులు నిలిచిపోయాయి. అయితే ఆ భూములను ఇటీవల ఎస్ఈజెడ్‌కు కేటాయించినట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆ భూముల్లో కొంత ప్రభుత్వ భూములు ఉన్నాయని కలెక్టర్‌కు కొంతమంది ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ఐ రమ్యస్వాతి, వీఆర్ఓ శ్రీనివాసులు సంస్థకు చెందిన భూముల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి అక్కడి ప్రతినిధులతో చర్చించారు.

ఎమ్మెల్సీని కలిసిన వీఓఏలు


ఎమ్మెల్సీకి వినతి పత్రం ఇస్తున్న వీఓఏలు

గూడూరురూరల్: స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌ను శనివారం స్థానిక ఆయన నివాసంలో చిట్టమూరు, కోట, వాకాడు మండలంలోని వైఎస్సార్ క్రాంతి పథంలో పనిచేసే వీఓఏలు కలిసి తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. సీఎంను కలిసిన వెంటనే వీఓఏల సమస్యలపై చర్చిస్తామని హామీ ఇచ్చారు. వీఓఏల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపూర్ణమ్మ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న సునందన

రాపూరు: గర్భిణులు, బాలింతలు, రక్తహీనతను అధికమించేందుకు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ సీడీపీఓ సునందన పేర్కొన్నారు. రాపూరు, గోనుపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార వారోత్సవాలను శనివారం నిర్వహించారు.

సేంద్రియ ఎరువులతోనే లాభాలు


మాట్లాడుతున్న ఏడీ ఉమ

వాకాడు: వ్యవసాయ సాగులో సేంద్రియ ఎరువుల వాడకంతో రైతులకు నాణ్యమైన దిగుబడులతోపాటు మంచి లాభాలు వస్తాయని నాయుడుపేట వ్యవసాయశాఖ ఏడీ డి.ఉమ తెలిపారు. ఆమె శనివారం వాకాడు రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశమయ్యారు. ఏఓ దీప, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే రక్తహీనత దూరం


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

కోట: మండలంలోని చిట్టేడు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా శనివారం గర్భిణులకు, బాలింతలకు అవగాహన కలిగించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కవిత మాట్లాడుతూ రక్తహీనత లేకుండా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు.

ఇంటివద్దకే వైఎస్సార్ సంపూర్ణ పోషణ

గూడూరురూరల్: గర్భిణులు, బాలింతలకు ఇంటి వద్దకే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందజేస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమావతి అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని విందూరు, వేములపాళెం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు.

నివాళులర్పిస్తున్న నేదురుమల్లి, డాక్టర్ విబి సాయికృష్ణ యాచేంద్ర



గూడూరు: వైఎస్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు నివాళి



సూళ్లూరుపేటలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



మరపురాని మహానేత వైఎస్సార్

వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఆయన విగ్రహానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు చేశారు. ఆయన జ్ఞాపకాలను స్మరించుకుంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని కొనియాడారు. వైఎస్సార్ అమర్‌రహే అంటూ నినదించారు.

- వాడవాడలా వైఎస్సార్ వర్ధంతి
- మిన్నంటిన సేవాకార్యక్రమాలు
- వైఎస్ విగ్రహాలకు నివాళి


కలవకూరులో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గూడూరురూరల్: పట్టణంలోని బనిగిసాహెబ్‌పేట ప్రాంతంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. వైఎస్సార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

కోట: కోటక్రాస్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహానికి ఊనుగుంటపాళెంలో, గూడలి, చిట్టేడులో, కర్లపూడిలో, కేసవరంలో పార్టీ నేతలు నివాళులర్పించారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: పుల్లూరు, కలవకూరు గ్రామాల్లో, అదేవిధంగా పెళ్లకూరు, నెలబల్లిలో, పాలచ్చూరు, చెంబేడు పెన్నేపల్లి, రోసనూరు, శిరసనంబేడు, పాలచ్చూరు, అనకవోలు గ్రామాల్లోని వైస్సార్ వర్ధంతి నిర్వహించారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్ : స్థానిక నేదురుమల్లి నివాసంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి , రాజా కుటుంబీకులు, ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ విబి సాయికృష్ణ యాచేంద్ర వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ పాల్గొన్నారు.

డక్కిలిలో..

డక్కిలి: దేవునివెల్లంపల్లి రోడ్డు, కమ్మపల్లి రోడ్డు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం నేతలు అన్నదానం చేశారు. వడ్లమోపూరులో నేతలు నివాళుర్పించారు.

రాపూరులో..

రాపూరు: స్థానిక గ్రంథాలయం వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి పార్టీ నేతలు నివాళుర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాల్లోని రోగులకు రొట్టె,పండ్లు పంపిణీ చేశారు.

సైదాపురంలో..

సైదాపురం: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేతలు నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లను అందజేశారు.

కలువాయిలో..

కలువాయి: కలువాయిలో వైఎస్సార్‌సీపీ నేతలు వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.

ఎమ్మెల్యే కిలివేటి నివాళి

సూళ్లూరుపేట రూరల్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నేతలు నివాళులర్పించారు.

ఓజిలిలో..

ఓజిలి: ఆర్మేనిపాడు, చిలమానుచేను, కర్రబల్లవోలులో, ఓజిలిలో వైఎస్సార్‌సీపీ నేతలు నివాళులర్పించారు.

వాకాడులో..

వాకాడు: వాకాడులో పార్టీ నేతలు వైఎస్ విగ్రహానికి నివాళుర్పించారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: స్థానిక పాత బస్టాండ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నేతలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. గొట్టిప్రోలు గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

చిల్లకూరు: మండలంలో పార్టీ నేతలు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


కోటక్రాస్ రోడ్డులో..


వాకాడులో నివాళి


ఆర్మేనిపాడులో..

చిట్టమూరులో..

చిల్లకూరు(చిట్టమూరు): కొత్తగుంటలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు.


గూడూరులో అన్నదానం


డక్కిలిలో అన్నదానం


రోగులకు బ్రెడ్ పంపిణీ చేస్తున్న నేతలు


తిక్కవరంలో..


సైదాపురంలో..


కొత్తగుంటలో..


కలువాయిలో..


రాపూరు ప్రభుత్వ వైద్యశాలలో..

దసరాకు టిడ్కో ఇళ్ల గృహప్రవేశాలు

- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు ఇచ్చిన హామీ మేరకు ఈ దసరా పండుగ కానుకగా పూర్తయిన టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేసి గృహ ప్రవేశాలు నిర్వహించనున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని జగనన్న కాలనీలో నిర్మాణం జరుగుతున్న గృహాలు, పూర్తయిన టిడ్కో అపార్ట్‌మెంట్‌లు, కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను శనివారం పరిశీలించారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీలో 1,008 టిడ్కో గృహాలు పూర్తయ్యాయని, లబ్ధిదారులకు దసరా పండుగ రోజున గృహాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో 175కి 175 స్థానాలు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకునేలా వైఎస్సార్‌సీపీ శ్రేణులు కృషిచేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, జిల్లా సహాయకార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, కౌన్సిలర్ జానకిరామయ్య, వహిద, నాయకులు కందాటి రాజారెడ్డి, చింతపట్ల మురళి, కామాక్షి, కృష్ణయ్య, హౌసింగ్ డీఈ జహీర్‌ఉద్దీన్ పాల్గొన్నారు.


టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న నేదురుమల్లి

గూడూరు చేరిన ప్రజాసంక్షేమ యాత్ర

గూడూరురూరల్: మార్కాపురం నుంచి ఇచ్ఛాపురం వరకు జగనన్న సైనికులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకులు ఎస్.కె.జిలానిబాషా బృందం చేపట్టిన ప్రజా సంక్షేమ యాత్ర శనివారం గూడూరు పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా వారు స్థానిక ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావును కలిసి యాత్ర వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు జిలానీబాషాను శాలువాతో సత్కరించారు. పట్టణంలోని ఐసీఎస్‌రోడ్డులో నిర్మాణంలో ఉన్న కూరగాయల మార్కెట్‌ను శనివారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పరిశీలించారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, జేసీఎస్ కన్వీనర్లు రాఘవరెడ్డి, శ్రీహరి పాల్గొన్నారు.


జిలాని బాషాను సత్కరిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

పథకాలు సద్వినియోగం చేసుకోండి


మాట్లాడుతున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

పెళ్లకూరు: రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొదుపు మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థిక ప్రగతి సాధించాలని మండల పరిషత్ అధ్యక్షుడు పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో 18వ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్ బాబు, ఏపీజీబీ మేనేజర్ వివేక్, ఏపీఎం మునిరాజయ్య, ఏరియా కోఆర్డినేటర్ మురళి, ఎంపీటీసీ కుమారస్వామి పాల్గొన్నారు.

రాగి తీగ చోరీపై ఫిర్యాదు

చిల్లకూరు: పరిశ్రమలో రాగితీగ చోరీకి గురైనట్లు పరిశ్రమ ప్రతినిధులు శనివారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కడివేడు రెవెన్యూ పరిధిలోని నేదురుమల్లి రాజ్యలక్ష్మి గిరిజన కాలనీ సమీపంలోని కల్పతరువు అల్లాయీస్ పరిశ్రమలో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు 4 వేల మీటర్ల రాగి తీగను చోరీ చేశారని, విలువ రూ.3.70 లక్షలు ఉంటుందని పరిశ్రమ ప్రతినిధులు ఫిర్యాదు చేసారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలు

గూడూరురూరల్: విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని గూడూరు ఆర్డీఓ ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. గూడూరు పట్టణంలోని హెచ్‌డీ ఎరీనా ఇండోర్ స్టేడియంలో ది గూడూరు షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్కూల్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ఆర్డీఓ ప్రారంభించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు చేవూరు విజయమోహన్‌రెడ్డి, ఎల్ఏపీ స్కూల్ కరస్పాండెంట్ బి.శ్రీకాంత్‌రెడ్డి, అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జమాలుల్లా, కోట రామారావు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గిరిబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

చట్టాల ఉల్లంఘనపై కార్మికుల కన్నెర్ర

పెళ్లకూరు: కార్మిక చట్టాలు ఉల్లంఘనపై స్టీల్ పరిశ్రమ కార్మికులు రిలే దీక్షలు ప్రారంభించారు. శిరసనంబేడు గ్రామంలో ఉన్న భారీ స్టీల్ పరిశ్రమలో 500మంది కార్మికులు పనులు చేస్తున్నారు. ఇక్కడ కార్మిక చట్టాలు అమలు కాకపోవడంతోపాటు వలస కార్మికులకు సరైన వసతులు కూడా లేకపోవడంతో కార్మికులు కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ రోజుకు 12గంటలు కార్మికులతో పనులు చేయించుకుంటున్నారు. అయితే సరిపడా జీతాలు చెల్లించకుండా కేవలం రూ.10వేలు మాత్రమే చెల్లిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఈవిషయమై కార్మికులు అనేక పర్యాయాలు యాజమాన్యంతో మాట్లాడినప్పటికి ప్రయోజనం లేకపోగా ప్రశ్నించిన కార్మికులను పనుల నుంచి తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మిక చట్టాలు అమలు చేసి పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు పనులకు వెళ్లకుండా పరిశ్రమ వెలుపల దీక్షకు పూనుకున్నారు.


పరిశ్రమ గేటు ముందు ఆందోళన చేస్తున్న కార్మికులు

ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు



ఇస్రో ఆకారంలో విద్యార్థులు

నాయుడుపేట: శ్రీహరికోట షార్ నుంచి శనివారం ఆదిత్య ఎల్–1 మిషన్ విజయోత్సవంపై గురుకుల నాయుడుపేట అంబేడ్కర్ విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు

గూడూరురూరల్: ఇస్రో శాస్త్రవేత్తలు శనివారం షార్ నుంచి ప్రయోగించిన ఆదిత్య ఎల్–1 ఉపగ్రహం విజయవంతంగా కక్ష్యలో ప్రవేశించడంతో గూడూరు రెండో పట్టణ పరిధిలోని వీఎస్ఆర్ పాఠశాల విద్యార్థులకు ఇస్రో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తూ ఇస్రో ఆకారంలో నిలబడి ఇస్రో శాస్త్రవేత్తలకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.


నాయుడుపేటలో..

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

దొరవారిసత్రం: బైక్ అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. అక్కరపాక గ్రామానికి చెందిన గోవర్ధన్ దొరవారి సత్రంలోని ఓ హోటల్‌లో వంట మాస్టర్. ఈ క్రమంలో హోటల్‌లో పనులు ముగించుకుని శుక్రవారం రాత్రి తిరిగి ఇంటికి వెళుతుండగా బైక్ అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో గోవర్ధన్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ అతన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెళ్లకూరు: మండలంలోని పుల్లూరు గ్రామ సమీపంలో స్వర్ణముఖినది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను శనివారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈమేరకు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.